క్లుప్తంగా

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే



మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బాపురావు

బోథ్: హైదరాబాద్‌లో నూతన సచివాలయంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సచివాలయంలో మంత్రుల కార్యాలయంలో మంత్రులను కలిశారు. తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.

పోరాట ఫలితమే రైతులకు పరిహారం



కాంగ్రెస్ నాయకులకు మిఠాయిలు తినిపిస్తున్న రైతులు

బేల: గత వానాకాలంలో విక్రాంత్ కంపెనీ సోయా విత్తనాలు విత్తుకుని నష్టపోయిన రైతులకు తమ పోరాట ఫలితంగా రూ.22.35 లక్షలు పరిహారం మంజూరైందని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఇటీవల ఆమరణ దీక్షకు సిద్ధం కావడంతో కంపెనీ యజమాన్యం స్పందించిందన్నారు. రైతులు కాంగ్రెస్ నాయకులను సన్మానించారని తెలిపారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, వాంఖడే రూప్‌రావు, ఘణేశ్యాం, మడావి చంద్రకాంత్, బొర్రె శంకర్, రాత్రే విపిన్, గోడే అవినాష్, రాకేశ్ పాల్గొన్నారు.

పరామర్శ

బోథ్: మండంలోని బాబెర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఆత్రం సుశీల బంధువు ఆత్రం కాశీరాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహిళా కమీషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట సామాజిక గాయకురాలు మర్సుకోల సరస్వతి, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



మాట్లాడుతున్న రాథోడ్ రమేశ్

ఉట్నూర్‌రూరల్: సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు చేపట్టిన సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరింది. వారి సమ్మెకు మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ మద్దతు తెలిపారు. వీవోఏలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కొండేరి రమేశ్, రాజశేక్, కిరణ్, కమల, రాజమణి, సరోజ, గట్కు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన గజేందర్

బోథ్: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడె గజేందర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 26న ఆదిలాబాద్‌లో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలీ విజయవంతం కావడం, బోథ్‌లో నియోజకవర్గంలో తాజా పరిస్థితి, మండలాల కమిటీలపై చర్చించినట్లు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ఎదులాపురం: స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో అక్షయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నాయకులు గుడిపల్లి నగేశ్ పాల్గొన్నారు.

అన్నదానం

ఎదులాపురం: సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో అన్నదానం నిర్వహించారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాసరావు, మావల ఉప సర్పంచ్ మహేందర్, హాజరై పేదలకు అన్నదానం చేశారు. ఇందులో ట్రస్ట్ బాధ్యులు సుధీర్ కుమార్ సంగెం, మహేందర్ రెడ్డి, సలీమ్, శుభాష్, పవన్, శేఖర్, గణేష్, డిన్ను పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

- నేలకొరిగిన పంటలు
- విరిగిన విద్యుత్ స్తంభాలు
- అంధకారంలో గ్రామాలు



అట్నంగూడలో వంతెన పైనుంచి వెళ్తున్న వరద



మార్కగూడలో నేలకొరిగిన జొన్నపంట



విరిగిన విద్యుత్ స్తంభం

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. శ్యాంపూర్, యేంద గ్రామాల్లో ఇళ్లపై రేకులు లేచిపోయాయి. స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. మండలంలోని అట్నంగూడ గ్రామ సమీపంలోని వంతెనపై నుంచి వరదనీరు ప్రవహించింది. పలు గ్రామాల్లో రైతులు సాగుచేసిన జొన్న, నువ్వు పంటలు దెబ్బతిన్నాయి. జొన్నపంట దెబ్బతిని నల్లగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

తెగి పడిన విద్యుత్ తీగలు

గుడిహత్నూర్: మండలంలోని లింగాపూర్ ఎస్సీ కాలనీపై నుంచి కొల్హారీ వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగలు గాలివానకు తెగిపడ్డాయి. ఆ సమయంలో ఎవరూ బయట లేక పోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు జాగ్రత్త పడి ఆటు వైపు ఎవరూ వెళ్లకుండా జాగ్రత్త పడ్డారు. అధికారులు అందుబాటులోకి రాక పోవడంతో స్థానికులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఏఈ గౌతం అక్కడికి చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్ తొలగించాలని, లేదంటే తీగలు పట్టుకొని చస్తామన్నారు. సమస్య పరిష్కరించే వరకు తీగలు ఇంటిపై నుంచి వేయొద్దన్నారు.

అపూర్వ సమ్మేళనం



సొనాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చిన్ననాటి జ్ఞాపకాలను నెమెరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు.



ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని సెయింట్‌పాల్ పాఠశాలలో 1998-2023 సంవత్సరం వరకు చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. పద్మ శ్రీ అవార్డు గ్రహీత కనక రాజు, అప్పటి ప్రిన్సిపాల్ రేనస్, కరస్పాండెంట్ ఫాదర్ మాథివ్ హాజరయ్యారు. 500 మంది పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం అనంతరం యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమెరువేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డానా, కరస్పాండెంట్ ఫాదర్ వినోద్ పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేల అవినీతి చిట్టా బయట పెట్టాలి’



బోథ్: నినాదాలు చేస్తున్న నాయకులు



ఇంద్రవెల్లి: నిరసన తెలుపుతున్న నాయకులు

ఇంద్రవెల్లి: దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కాంబ్లే బాలాజీ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. దళితబంధు పథకంలో ఎమ్మెల్యేలు, అనుచారులు రూ. 2 లక్షల నుంచి రూ. 3లక్షల వరకు వసూలు చేశారని స్వయం సీఎం కేసీఆర్ చెప్పారని, హైకోర్టు సుమోటోగా తీసుకోని విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాంబ్లే వికాస్, రాధా, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: దళితబంధు పథకంలో డబ్బులు వసూలు చేసిన వారిని అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ బరుకుంట సుభాష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఎమ్మెల్యేలు యూనిట్‌కు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వసూలు చేశారని, సీఎం కేసీఆర్ తన దగ్గర ఉన్న చిట్టాను బయట పెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టి రవి, పట్టణ అధ్యక్షుడు దుబ్బాక చందు, నరేశ్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కోకన్వీనర్ పసుల శ్రీకాంత్, కల్లేపల్లి మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: దళితబంధులో ఎమెల్యేలు కమీషన్‌లు తీసుకుంటున్నట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్ వారి పేర్లు బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడారు. హైకోర్టు సుమోటోగా తీసుకుని కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ పాలెపు గణేశ్, అడ్డిగ స్వామి, రవి, అఖిల్, ప్రకాష్, శంకర్, దశరథ్, వసంత్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: దళితబంధు పథకంలో అవినీతి ఎక్కువమైంది, కమీషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాలేపు గణేశ్, గైక్వాడ్ సూర్యకాంత్, ఆరేపల్లి గణేశ్, కలిగేటి ప్రకాష్, ఎడ్ల దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

ఆదిలాబాద్‌రూరల్: అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఆదివారం సామ్రాట్ అశోక బుద్ధా విహార్ కైలాస్‌నగర్‌లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పంచశీల జెండా ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బాబాసాహెబ్ కాంబ్లే నిర్వహించిన కార్యక్రమానికి అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ దుర్గం శేఖర్ హాజరై మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇందులో సభ అధ్యక్షుడు శైలెందర్ వాగ్మరే, దాదాసాహెబ్ జాబడే, గంగారాం బోర్కర్, సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు దయానంద్ కాంబ్లే, సచిన్ మూన్, సలీక్ రావు నాగరాడే, రవి జాబడే, శోభబాయి, బేబీ కానిదే తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభోత్సవ సంబురాలు

ఉట్నూర్‌రూరల్: హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవం చరిత్రలో నిలిచిపోతుందని దళిత జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రజ్ఞశీల్ అన్నారు. ఇది దళితుల ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. సచివాలయానికి అంబేద్కర్ నామకరణం చేయడం పట్ల ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో సంబురాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, రాజన్న, లక్ష్మిపతి, మహేందర్, బలవంత్, సుశీల్, జుబేర్ ఖాన్, ముజీబ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

‘త్వరలో అందరికీ ఇళ్ల పట్టాలు’



దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న ప్రేమేందర్

ఎదులాపురం: మున్సిపల్ పరిధిలోని బంగారిగూడలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, త్వరలో ఇళ్ల పట్టాలు అందజేస్తామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా నాలుగు కౌంటర్లు, కంప్యూటర్లు ఏర్పాటు చేసి కాలనీవాసుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. గతంలో ఎమ్మెల్యే జోగు రామన్న కాలి నడకన కలియ తిరుగుతూ సమస్యలను గుర్తించారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం.. సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్ మోబిన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి కృషి

ఆదిలాబాద్: నిమిషాంబ దేవి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నకాశా సంఘం ఆధ్వర్యంలో నిమిషాంబ దేవి అమ్మవారి జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. నిమిషాంబ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన స్థలం కేటాయింపు, నిర్మాణ విషయాలను ఎమ్మెల్యే జోగు రామన్న దృష్టికి తీసుకెళ్తాన్నారు. కార్యక్రమంలో జిల్లా జాగృతి అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్, నకాష్ సంఘం అధ్యక్షుడు శ్రీపోలకొండ విలాస్ వర్మ, ప్రధాన కార్యదర్శి పరుషరౌతు, వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు రాచర్ల నవీన్ కుమార్ వర్మ, కోశాధికారి నాంపల్లి శ్రీనివాస్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం చేయండి

నార్నూర్: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే విగ్రహ ప్రతిష్ఠాపనను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ విఠల్, సర్పంచ్ బానోత్ గజానన్‌నాయక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని సేవాలాల్ కమ్యూనిటీ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 10 నుంచి 12 వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చౌహాన్ మహేందర్, ఆడే సురేశ్, బిక్కు చౌహాన్, ఆడే ధర్మేందర్, ఆడే విశ్వనాథ్, రాథోడ్ ఫకీరా, యశ్వంతరావు, హరిచంద్ర, సికిందర్ పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ విజయవంతం



ప్రధాని ప్రసంగాన్ని ఆలకిస్తున్న నాయకులు

ఆదిలాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ విజయవంతమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మన్ కీ బాత్ ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. ప్రధాని సామాజిక పరిస్థితులు, అభివృద్ధిని గురించి మాట్లాడారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంకత్ రమేశ్, లాలా మున్న, సోమ రవి, ఆకుల ప్రవీణ్, సునందరెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నేరడిగొండ మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో కూలీలు తిలకించినట్లు కార్యక్రమ మండల ఇన్‌చార్జి సాబ్లే సంతోశ్ సింగ్ తెలిపారు. లింగట్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తూ కూలీలు వీక్షించారు.

వంతెన నిర్మించేదెప్పుడో?



గూడశివారులోని వాగులో చేపట్టని బ్రిడ్జి నిర్మాణం

- బేల– గూడ బీటీరోడ్డు పనులు పూర్తి
- వాగుపై నిర్మించని వంతెన
- నిధులు మంజూరు చేయాలంటున్న ప్రజలు

బేల: బేల– గూడ రోడ్డు మార్గంలో గూడ గ్రామ శివారులోని వాగుపై వంతెన ఎప్పుడు నిర్మిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో రూ.4కోట్ల వ్యయంతో రోడ్డు పనులు చేపట్టగా.. వంతెన నిర్మాణం చేపట్ట లేదు. వాగుకు అటు ఇటు కిలోమీటరు వరకు బీటీ రోడ్డు పనులు నిలిచిపోయాయి. రెండున్నర ఏళ్లుగా వంతెన నిర్మాణం, రోడ్డు నిర్మాణంకాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వంతెన, రోడ్డు నిర్మాణం పూర్తయింతే గూడ, కాంఫుర్‌పూర్, మణియార్‌పూర్ గ్రామాల ప్రజలకు దూరభారం తగ్గుతుంది.

రూ.4 కోట్లతో పనులు ఇలా..

మండల కేంద్రం నుంచి (సాంగిడి రింగ్ రోడ్డు మార్గంలో) గూడ గ్రామం 8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈరోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. దీంతో ఎమ్మెల్యే జోగు రామన్న ప్రత్యేక చొరవతో ఐదేళ్ల క్రితం గూడ గ్రామానికి మండల కేంద్రం నుంచి 4.2 కిలోమీటర్లు అనుసంధాన బీటీరోడ్డు నిర్మాణం కోసం రూ.4 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా మండల కేంద్రం శివారులో మహాంకాళి ఆలయం ఎదురుగా ఉన్న వాగు నీటి ఉధృతిని నిలువరించేందుకు వాగుపై నాన్ రిటర్నింగ్ వాల్, 7 కల్వర్టులు, ఒక బ్రిడ్జి, బీటీరోడ్డు పనులు చేపట్టారు. ఈపనులన్నీ రెండున్నరేళ్ల క్రితం పూర్తయ్యాయి.

వంతెన నిర్మాణానికి నిధులు లేక..

గూడ గ్రామ శివారులోని వాగుకు వంతెన నిర్మించలేదు. ఇక్కడ వాగు చాలా విస్తీర్ణంగా ఉండడంతో నిధులు సరిపోకపోవడంతో పనులు చేపట్టలేదని పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు చెబుతున్నారు. రెండేళ్ల క్రితమే అధికారులు వంతెన కోసం రూ.3 కోట్లు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొంటున్నారు. కానీ ఇప్పటిదాకా ఎటువంటి నిధులు మంజూరు కాలేదు.

దూరం తగ్గుతుంది



బేల– గూడ అనుసంధాన బీటీరోడ్డు పనులు రెండున్నర ఏళ్ల క్రితం చేపట్టారు. సాంగిడి రింగ్ రోడ్డు మార్గంలో మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. నూతన బీటీరోడ్డు నిర్మాణంతో దూరం సగానికి తగ్గుతుంది. కానీ గూడ వాగుపై వంతెన నిర్మాణం చేపట్ట లేదు. పనులు పూర్తయితే దూరం సగానికి తగ్గనుంది.

–హేమరాజ్, కాంఘర్‌పూర్

పనులు పూర్తి చేయాలి



బేల– గూడ అనుసంధాన బీటీ రోడ్డు రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టారు. కానీ వాగుకు వంతెన నిర్మాణం చేపట్టలేదు. నిధులు సరిపోకపోవడం లేదని ఆఫీసర్లు చెబుతున్నారు. వానకాలంలో సాంగిడి రింగ్ రోడ్డు మార్గంలోనే మండల కేంద్రానికి రాకపోకలు చేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా వంతెన నిర్మాణం చేపట్టాలి.

– గావుండే ఘణేశ్యాం, గూడ

ఘనంగా వాసవీమాత జన్మదినోత్సవం



నృత్యం చేస్తున్న మహిళలు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు, భక్తులు

ఆదిలాబాద్: శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలను ఆలయంలో ఆదివారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి జన్మదినోత్సవం పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. చివరి రోజు అభిషేకం నిర్వహించారు. అనంతరం వాసవిమాత ఉత్సవ విగ్రహంతో ఊయల సేవ చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని రూ. 21లక్షల 21వేల 203 నగదుతో అలంకరించారు. సాయంత్రం శోభాయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మహిళల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేశ్వర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా తిరుకల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

ఆదిలాబాద్: పట్టణంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి 55వ తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదలను అందించారు. అర్చకులు ఆచార్య సునీలు, చంద్రశేఖర్, బండారి దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి సాధించాలి



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎంపీపీ

ఉట్నూర్‌రూరల్: ఆత్మవిశ్వాసంతో మహిళలు అభివృద్ధి సాధించాలని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో ఎస్‌బీఐ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు, యువతకులకు ఆదివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఆర్‌సెటీ సంచాలకులు లక్ష్మణ్, సిబ్బంది ఆశన్న, మల్లయ్య, సతీశ్, రమేశ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.